అనుమానాస్పదంగా ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి-అనంతపురం

అనుమానాస్పదస్థితిలో ఓ ఇంటర్ విద్యార్థిని మృతి చెందారు. అనంతపురంలోని నలంద జూనియర్ కళాశాల హాస్టల్‌లో ఈ శుక్రవారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. దిశ డిఎస్‌పి అంధోనప్ప తెలిపిన వివరాల మేరకు.. అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలం కలుహోళ్ళ గ్రామానికి చెందిన పాటిల్ సుధా (18) అనంతపురంలోని నలంద కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. జడీవల సృగమంలో నిర్వహించిన గొరవమ్మ పండుగకు నవంబరు 29న కళాశాల నుంచి విద్యార్థిని ఇంటికి వెళ్లారు. తిరిగి డిసెంబరు ఒకటి మధ్యాహ్నం 2.40 గంటలకు లేడీస్ హాస్టల్‌కు వచ్చారు. కళాశాలకెళ్లి సాయంత్రం 5.52 గంటలకు తిరిగి హాస్టల్‌కు చేరుకున్నారు. నాలుగో అంతస్తుపైకి ఎక్కి అక్కడి నుంచి కిందకు దూకేశారు. తీవ్రగాయాలతో సుధా అక్కడికక్కడే మరణించారు. ఈ విషయాన్ని కళాశాల యాజమాన్యం పోలీసులకు తెలిపింది. తమ కూతురి మృతిపై అనుమానాలు ఉన్నాయని విద్యార్థిని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కులగణన దేశ వ్యాప్తంగా చేపట్టండి

- రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బీసీ జనగణన కేంద్ర ప్రభుత్వమే చేపట్టాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు డిమాండ్ చేశారు. జనగణనలో భాగంగా కులగణనను కూడా చేపట్టాలని, దీనిని దేశ వ్యాప్తంగా ఒకేసారి నిర్వహించాలని కోరారు.

గుంటూరులోని తన కార్యాలయంలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీసీ గణనకు కేంద్రం ముందుకు రావాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా కాకుండా దేశ వ్యాప్తంగా నిర్ధిష్టంచేసి దాని ద్వారా దేశంలోని బీసీలకు మేలు జరుగుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. రాష్ట్రంలో వాయిదా వేసిన కులగణనను వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో బీసీలపై జరుగుతున్న దాడులపై ప్రభుత్వం స్పందించాలన్నారు. ఆయా సంఘటనలపై నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కుల కోసం ప్రజా ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

ఎల్ఐసిని దెబ్బతీయాలని చూస్తే ఊరుకోం

- ఐసిఇయు విశాఖ డివిజన్ 49వ జనరల్ కాన్ఫరెన్స్‌లో వక్తలు
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఎల్ఐసిని దెబ్బతీయాలని చూసే శక్తుల ఓటమే లక్ష్యంగా ఉద్యోగులు, ప్రజలు పని చేయాలని పలువురు వక్తలు విశాఖ వేదికగా పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐసిఇయు) విశాఖ డివిజన్ 49వ జనరల్ కాన్ఫరెన్స్ శనివారం విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరిగింది. దీనికి యూనియన్ డివిజన్ అధ్యక్షులు ఎం.కామేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో మాజీ ఎమ్మెల్సీ, ఎంబిఎస్.శర్మ మాట్లాడుతూ జాతీయోద్యమ స్ఫూర్తితో, అభ్యుదయ భావాలతో ఎల్ఐసి రక్షణకు పోరాటాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఎల్ఐసిలో 40 కోట్ల మంది పాలసీదారులు రూ.లక్ష కోట్లు దాచుకున్నారని, ఆ డబ్బును కార్పొరేట్లు దోచుకోవాలని చూస్తున్నారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి సర్కారు వారికి వత్తాసు పలుకుతోందన్నారు. ఇన్సూరెన్స్ రంగం సొంత కాళ్లపై నిలబడాలంటే బీజెనెస్‌ను సిబ్బంది మరింత పెంచాల్సిన అవసరముందని తెలిపారు. సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఎస్ఇజెడ్ఇఐఎఫ్) అధ్యక్షులు కె.సతీష్ ప్రారంభోపన్యాసం చేస్తూ ఎల్ఐసికి దేశంలో రూ.47 లక్షల కోట్ల ఆస్తులు ఉన్నాయని, గత ఏడాదితో పోలిస్తే 10 శాతం బీజినెస్ పెరిగిందని తెలిపారు. క్లెయిమ్‌లు 99 శాతం పరిష్కరించి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. ఎల్ఐసి బలోపేతానికి కృషి చేసే రాజకీయ పార్టీలను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ సభలో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఐసిఇయు విశాఖపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.వరప్రసాద్ తీర్మానం ప్రవేశపెట్టగా జిఎస్ఆర్.గోవింద్ బలపరిచారు. వేదికపై డివిజన్ ఎసిస్, ఎసిబి జెర్నల్ ఆపోసియేషన్ అధ్యక్షులు దామోదర్, ఒబిసి అసోసియేషన్ సెక్రటరీ బి.హరనాథ్, క్లాస్-1 నాయకులు వెంకటరావు, క్లాస్-2 నాయకులు రవికుమార్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు మోహనరావు, ఇన్సూరెన్స్ రంగ నాయకులు ఎంఠీనివాస, కృష్ణమూర్తి, ఏజెంట్స్ సంఘం నాయకులు తిరుమలరావు, ఫార్వర్డ్ ఏజెంట్స్ పి అండ్ ఐఆర్ మేనేజర్ భగవాన్ ప్రసాద్, ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న ఎంబిఎస్.శర్మ, వేదికపై సతీష్ తదితరులు

జంబో లీడర్‌షిప్ మాట్లాడుతున్న మాజీ ఎలక్షన్ కమిషనర్

అర్హుల ఓటు తొలగించడం అప్రజాస్వామికం

- రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ

ప్రజాశక్తి - దుగ్గిరాల (గుంటూరు జిల్లా)

ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అర్హుల ఓటు తొలగించవద్దని రాష్ట్ర మాజీ ఎలక్షన్ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గుంటూరు జిల్లాలోని తన స్వగ్రామమైన దుగ్గిరాలలో ఆయన శనివారం పర్యటించారు. జడీవల ఒకే పోలింగ్ కేంద్రంలో 23 ఓట్లు తొలగించారని వచ్చిన ఫిర్యాదుపై ఆరా తీశారు. ముందుగా గ్రామంలోని అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఓటు కోల్పోయిన ఓటర్ల రాజ్యాంగ ప్రకారం తమ హక్కులు కాపాడాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బదురుకొన్న ఎక్కువ మంది ఓటు తొలగింపే ఏర్పడితే త్రిసభ్య కమిటీ విచారణ జరిపిన అనంతరం నిర్ణయం తీసుకోవాలన్నారు. కానీ ఫారం-7ని దుర్వినియోగం చేసి వివక్షతో ఓట్లు తొలగించారని విమర్శించారు. అక్రమంగా ఓట్లు తొలగించిన వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుందని ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని ఉద్యోగులను హెచ్చరించారు.ఉద్యోగులు కూడా విధులు ఎక్కడ నిర్వహిస్తున్నా తమ సొంత ఊళ్లలో ఓటు హక్కు కలిగి ఉండడం మంచి విషయమని, అయితే వారు అక్కడ ఉండడంలేదన్న కారణంగా ఓట్ల తొలగింపు సరికాదని తెలిపారు.

డ్యాన్స్‌లతో ఆకట్టుకున్న చిన్నారులు

అలరించిన విద్యార్థుల ప్రతిభా పాటవాలు

- ముగిసిన ఉక్కునగరం చిల్డ్రన్స్ ఫెస్టివల్

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

ఉక్కునగరం అంబేద్కర్ కళాక్షేత్రంలో మూడు రోజుల పాటు బాలమేళా ఆవరణలో విశాఖ చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉక్కునగరం చిల్డ్రన్స్ ఫెస్టివల్ శనివారంతో ముగిసింది. రెండో రోజూ విశాఖ నగరంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు వందలాదిగా తరలివచ్చి వారి ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. లఘు నాటికలు, జానపద బృంద నృత్యాలు, విభిన్న వేషధారణలు ఆకట్టుకున్నాయి. కథలు చెప్పడం, స్పెన్సీ పాకెట్స్‌ల ప్రదర్శన, సృజనాత్మక వస్తువుల తయారీ, మట్టితో బొమ్మల రూపకల్పన, జానపద బృంద గీతాలు, న్యూస్ రైటింగ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. నిత్యం తరగతి గదులోట పాఠ్య పుస్తకాలతో కుస్తీలు పట్టే చిన్నారులు ఈ కళావేదికపై తమ ప్రతిభకు పదును పెడుతూ అలరించారు. వివిధ అంశాల్లో సాంస్కృతిక ప్రదర్శనలతో పౌర అనిపించారు. ముఖ్య అతిథిగా హాజరైన రోటరీ క్లబ్ విశాఖపట్నం ప్రెసిడెంట్ డిఎం.రావు మాట్లాడుతూ ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి పిల్లల కోసం పని చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. జిబివిసి సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. విసిసి వ్యవస్థాపకులు డాక్టర్ కె.రమాప్రభ మాట్లాడుతూ పిల్లలు ఎంతో చురుగ్గా, ఉత్సాహంగా ఈ ఫెస్టివల్‌లో పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వీమల, తదితరులు పాల్గొన్నారు.

మనువాదుల పాలనలో రాజ్యాంగానికి ప్రమాదం

- అన్నే అనసూయ వర్ధంతి సభలో ఐద్వా నేత రమాదేవి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

దేశంలో మనువాదులు అధికారంలోకి రావడంతో లౌకిక రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి అన్నారు. ఐద్వా సీనియర్ నేత అన్నే అనసూయ వర్ధంతి సందర్భంగా శనివారం ఏలూరులోని ఉద్దరాజు రామం భవనంలో 'రాజ్యాంగం మనువాదం మహిళలు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. తొలుత అన్నే అనసూయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐద్వా జిల్లా అధ్యక్షులు పి.హైమావతి అధ్యక్షతన జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా రమాదేవి మాట్లాడారు. మహిళలు, చైనార్థిలు, దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని, ఇవన్నీ మనువాదం శక్తులు దాడులు చేస్తోందని విమర్శించారు. ప్రజలు తినే ఆహారం, మహిళలు వేసుకునే బట్టలపై ఆంక్షలు పెడుతోందన్నారు. దేశాన్ని మెసుకట్ట తీసుకెళ్లాలని బిజెపి తిరిగి చూస్తోందని విమర్శించారు. మనువాదంలో మహిళలు, దళితులు, గిరిజనులకు రక్షణ లేదని, మహిళను వంటింటికే పరిమితం చేయాలని చూస్తోందని తెలిపారు. అటువంటి మనువాదాన్ని తిరిగి సమాజంపై రుద్దాలని బిజెపి చూస్తోందని, ఇటువంటి సమయంలో ప్రజలంతా, ముఖ్యంగా మహిళలంతా బిజెపి విధానాలను తిప్పికొట్టాలని కోరారు. గుజరాత్ రాష్ట్రంలో బిల్కిస్ బానోలో ఏండు గర్భిణిపై అత్యాచారం చేసిన ఘటనలో జైలుకు వెళ్లిన దుర్మార్గులను బిజెపి విడుదల చేయించిందని గుర్తు చేశారు. మహిళలు, ప్రజా సమస్యలపై అన్నే అనసూయ అలుపెరగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ.. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ.శ్యామలాదేవి తదితరులు మాట్లాడారు. ఐద్వా ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, అన్నే అనసూయ కుమార్తె అన్నే కల్పన, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అన్నే అనసూయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు

చంద్రబాబు దంపతులకు దుగ్గమ్మ చిత్రపటం అందిస్తున్న ఆలయ అధికారులు

త్వరలో భవిష్యత్ కార్యాచరణ : చంద్రబాబు

- దుర్గమ్మను దర్శించుకున్న మాజీ సిఎం దంపతులు

ప్రజాశక్తి- వన్‌టౌన్ (విజయవాడ)

అలయాల దర్శనం అనంతరం తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి శనివారం విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం చేయించారు. వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి దుర్గమ్మ చిత్రపటం అందజేశారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ ధూర్త వైశ్రవం వచ్చి ప్రజలకు న్యాయం జరిగేలా ఆశీర్వదించాలని దుర్గమ్మను కోరుకున్నట్లు తెలిపారు. మానవ సంకల్పం నిమిత్తం దేవుని ఆశీస్సుల కోసం దేవాలయం దర్శనాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఆదివారం సింహాచలం, 5న శ్రీశైలం దర్శనాల అనంతరం దర్శకు వెళతానని తెలిపారు. ఈ నాలుగు రోజులూ రాజకీయాలు మాట్లాడనని చెప్పారు. ఈ కలియుగంలో తొరగా ప్రతిదీ మర్చిపోతామని, ఇప్పుడు పెడితే మాత్రం మర్చిపోలేమని అన్నారు. తాను కష్టకాలంలో ఉన్నప్పుడు తనకు మద్దతుగా గట్టిచాలీలో ఐటి ఉద్యోగుల ర్యాలీ నిర్వహించారని, భారతీయులంతా సంఘీభావాన్ని, విదేశాల్లో స్థితి తన కోసం ప్రార్థించారని పేర్కొన్నారు. తమ శేషజీవితం ప్రజలకే అంకితమన్నారు. చంద్రబాబు వెంట విజయవాడ ఎంపి కేశినేని నాని, ఎంఎల్‌సిలు అశోక్‌బాబు, వంచుమర్తి అనురాధ, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, నెట్టెం రఘురాం, టిడిపి నాయకులు బుద్ధ వెంకన్న, బోండా ఉమా, బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, జనసేన నాయకులు పోతిన వెంకట మహేష్ తదితరులు ఉన్నారు.

ప్రజాసైన్స్ ప్రచారానికి సోషల్ మీడియా

- జెవివి అధ్యక్షులు గేయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజలోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియాను వినియోగించాలని జనవిజ్ఞాన వేదిక(జెవివి) రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం గేయానంద్ అన్నారు. జనవిజ్ఞాన ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరగనున్న సోషల్ మీడియా వర్క్‌షాప్‌ను శనివారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, శాస్త్రీయత, వైవిధ్యం అనేవి సైన్స్‌కు మౌలికమైన అంశాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కార్పొరేట్లు తమ ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసం సైన్స్‌ను దురుద్దేశపూరితంగా సూడో సైన్స్‌ను, మూఢ నమ్మకాలను ప్రోత్సాహించేందుకు సోషల్ మీడియాను అవకాశంగా తీసుకొని ప్రచారం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శి కురా రామారావు మాట్లాడుతూ సైన్స్ అభివృద్ధి చెందడానికి ప్రశ్నించేతత్వం, పరిశీలించే గుణం మూల భావనలని చెప్పారు. తాత్రిక భావనలను విస్తరించాలని ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. జెవివి సోషల్ మీడియా విభాగం రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ జయప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శివర్గ సభ్యులు జి మురళీధర్, కెవివి కార్యనిర్వాహక, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విప్రో కన్యూమర్ రూ.250 కోట్ల స్టార్టప్ ఫండ్

బెంగళూరు : విప్రో కన్యూమర్ కేర్ వెంచర్స్ స్టార్టప్‌లకు మద్దతును ఇవ్వడానికి మరోమారు ప్రత్యేకంగా ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. రూ.250 కోట్లను తమ వెంచర్ ఫండింగ్‌కు అందిస్తున్నట్లు పేర్కొంది. దీంతో భారత్ సహా అగ్నేయాసియాలో వినియోగదారుల స్టార్టప్‌లలో పెట్టుబడి పెట్టడం, మద్దతు ఇవ్వనున్నట్లు పేర్కొంది. వినియోగదారుల అవసరాలను తీర్చే లక్ష్యంతో ఏర్పాటయ్యే వినూత్న సంస్థలలో పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. వైనాంటీ మాజా విధానాన్ని (25 శాతం వరకు) అవలంబిస్తామని తెలిపింది. అవసరమైన విధంగా స్టార్టప్‌లకు సహాయం, వృద్ధి కోసం తమ వ్యూహాన్ని కొనసాగిస్తామని విప్రో కన్యూమర్ కేర్ - వెంచర్స్ మేనేజింగ్ డైరెక్టర్ నమిత్ కేష్‌న్ తెలిపారు.

వ్యక్తిగత సంరక్షణ, చర్మ సంరక్షణ, గృహ సంరక్షణ, ఆరోగ్యం, ఆహారం, సువాసనలు, వ్యక్తిగత సంరక్షణ మొదలైన వాటిలో పనిచేసే సంస్థలపై దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. ఈ సంస్థను నాలుగు సంవత్సరాల క్రితం రూ.200 కోట్ల పెట్టుబడితో ప్రారంభించారు. ఇప్పటి వరకు 10 పెట్టుబడులు పెట్టింది.

బైజూస్‌లో వేతనాల చెల్లింపుల్లో ఆలస్యం

బెంగళూరు : ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌లో నిధుల కటకట మరింత పెరిగింది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఈ సంస్థ తాజాగా ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితికి దిగిందని ఎకనామిక్స్ టైమ్స్ ఓ కథనంలో పేర్కొంది. నవంబర్‌కు సంబంధించిన వేతనాల ఆలస్యం అయ్యాయని ఆ వ్యవహారంతో సంబంధం కలిగిన వారు తెలిపారు. దాదాపుగా 1,000 మంది ప్రభావితం అయ్యారు. వారికి సోమవారం వేతనాలు వేసే అవకాశాలు ఉన్నాయని సమాచారం. బైజూస్‌కు ఇండియాలో 14,000 మంది పైగా ఉద్యోగులు ఉన్నారు.

ఆథెర్ ఎనర్జీ 9,344 యూనిట్ల అమ్మకాలు

న్యూఢిల్లీ : విద్యుత్ చిన్నత్ర వాహనాల తయారీదారు ఆథెర్ ఎనర్జీ 2023 నవంబర్‌లో 9,344 యూనిట్లను విక్రయించినట్లు ప్రకటించింది.గతేడాది ఇదే మాసం అమ్మకాలతో పోల్చితే 22.5 శాతం వృద్ధిని కనబర్చినట్లు తెలిపింది. గడిచిన ఆక్టోబర్‌లో 10,056 యూనిట్ల అమ్మకాలను చేసింది. గడిచిన నెలలో దేశవ్యాప్తంగా 11 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. అదే విధంగా అంతర్జాతీయంగా తొలి డీలర్‌షిప్‌ను నేపాల్‌లో తెరిచినట్లు తెలిపింది. దేశంలో మొత్తంగా 100 నగరాల్లో 176 అవుట్‌లెట్స్‌కు విస్తరించినట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఈ సంస్థ ఆథెర్ 450, ఆథెర్ 450 ఎక్స్ మోడళ్లను విక్రయిస్తుంది.

రూ.1000 కోట్ల నిధుల సమీకరణలో ఐఐఎఫ్ఎల్ సమస్తా

న్యూఢిల్లీ : బ్యాంకింగేతర విత్త సంస్థ, మైక్రోఫైనాన్స్ కంపెనీ ఐఐఎఫ్ఎల్ సమస్తా రూ.1,000 కోట్ల నిధులను సమీకరించనున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం నాన్ కన్వర్టెడ్ డిబెంచర్ (ఎన్‌సిడి) సెక్యూర్డ్ బాండ్లను జారీ చేయనున్నామని పేర్కొంది. సంస్థ మూలధన అవసరాలు, వ్యాపార విస్తరణ కోసం ఈ నిధులను ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. 60 నెలల కాలపరిమితి కలిగిన బాండ్లపై గరిష్ఠంగా 10.50 శాతం వడ్డీ అందించనున్నట్లు తెలిపింది. అదే విధంగా 24, 36, 60 నెలల కాలపరిమితితో కూడిన బాండ్లపై నెలనిరి లేదా ఏడాదికి ఒక్క సారి వడ్డీ రేటును పొందవచ్చని పేర్కొంది. ఈ ఇష్యూ డిసెంబర్ 4న ప్రారంభమై.. 15న మూసుకుంటుంది. ఈ సంస్థ ఆథెర్ 450, ఆథెర్ 450 ఎక్స్ మోడళ్లను విక్రయిస్తుంది. ఈ బాండ్లను బిఎస్ఇ, ఎన్ఎస్ఇ వేదికలపై లిస్టింగ్ చేయనున్నట్లు పేర్కొంది.

రూ.1,000 ముఖ విలువ కలిగిన ఈ బాండ్లను ఒక దరఖాస్తులో కనీసం రూ.10,000 కొనాల్సి ఉంటుంది.

ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్‌కు 1500 శాఖలు ఉన్నాయని ఆ సంస్థ ఎండి, సీఇఒ వెంకటేష్ ఎస్ తెలిపారు. 2023 సెప్టెంబర్ ముగింపు నాటికి తమ సంస్థ రూ.12,196 కోట్ల ఎయిఎంను కలిగి ఉన్నదన్నారు. 2023-24 సెప్టెంబర్‌తో ముగిసిన ప్రభమార్థంలో సంస్థ రూ.233 కోట్ల లాభాలు నమోదు చేసిందన్నారు.

అన్న క్యాంటీన్ల రద్దు అన్యాయం

- యువగళంలో నారా లోకేష్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, పిఠాపురం

పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను వైసిపి ప్రభుత్వం రద్దు చేయడం అన్యాయమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆన్నారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి ప్రారంభమై పెద్దాపురం, పిఠాపురం, యు.కొత్తపల్లి మీదుగా ఉప్పాడ వరకు సాగింది. పలుచోట్ల నిర్వహించిన సభల్లో ప్రయివేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, బీసీ, దళిత సంఘాల నేతలు లోకేష్‌ను కలిసి వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి విధ్వంసాన్ని పూర్తిగా ప్రభవుత్వపట్టించారని విమర్శించారు. రకరకాల నిబంధనలు విధించి ప్రయివేటు విద్యాసంస్థలను జె ట్యాక్స్ కోసం వేధించి వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. కరోనా సమయంలో ప్రయివేట్ టీచర్లను ప్రభుత్వం ఆదుకోకపోవడంతో కూలి పనులకు వెళ్లిన సంఘటనలు అనేక ఉన్నాయని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రయివేట్ టీచర్లు, లెక్చరర్లకు ప్రభుత్వ వభకాలు వర్తించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రద్దు చేసిన అన్న క్యాంటీన్లను పునరుద్ధరిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని, దళితులను వేధించిన వారిపై కఠిన చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముస్లింల సంక్షేమాన్ని వైసిపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. పాదయాత్రలో టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్‌ఎన్.వర్మ, జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ పాల్గొన్నారు.


పాదయాత్రలో ప్రజలకు అభవాదం చేస్తున్న లోకేష్

60 బ్యాగ్‌లు మినహా గార శాఖలోని తనఖా బంగారం భద్రం

- ఎస్‌బిఐ వెల్లడి

హైదరాబాద్ : శ్రీకాకుళం జిల్లా ఎస్‌బిఐ గార శాఖలోని తనఖా బంగారు బ్యాగుల మాయంపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) వివరణ ఇచ్చింది. మాయమైన 86 బ్యాగ్‌లోట్ 26 ఇప్పటికే రికవరీ చేయబడ్డాయని ఎస్‌బిఐ విశాఖపట్నం డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్ తెలిపారు. దీనికి సంబంధించి ఖాతాదారులకు ఇప్పటికే సరైన సమాచారం అందించామన్నారు. వారి ప్రయోజనాలను బ్యాంకు చూసుకుంటుందని, ఖాతాదారులెవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూస్తామని పంకజ్ కుమార్ హామీ ఇచ్చారు. రికవరీ చేసిన 26 బ్యాగ్‌లోట్ అభరణాలు సరగ్గానే ఉన్నాయని ధృవీకరించబడ్డాయన్నారు. మిగిలిన బ్యాగ్‌ల రికవరీ కోసం ప్రత్యేక కొనసాగుతుందన్నారు. ఈ 60 బ్యాగులు మినహా గార బ్రాంచ్‌లో తాకట్టు పెట్టిన మిగత బంగారు సంచులు సరక్షితంగా ఉన్నాయని అన్నారు. తనఖా రుణాలు చెల్లించి వినియోగదారులు తమ ఆభరణాలను ఎప్పుడైనా తీసుకు వెళ్లవచ్చన్నారు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. ఖాతాదారులు తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఖాతాదారులకు ఎవరికీ నష్టం జరగదని ఆయన హామీ ఇచ్చారు.

ఇండస్ యాప్‌స్టోర్‌లోకి ప్రధాన గేమ్ డెవలపర్ల రాక

న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు గేమింగ్ అనుభవాన్ని మరింత చేరువ చేయడానికి ప్రముఖ గేమ్ డెవలపర్లను ఆన్ బోర్డింగ్ చేస్తున్నామని ఇండస్ యాప్‌స్టోర్ పేర్కొంది. ఆండ్రాయిడ్ ఆధారిత మొబైల్ యాప్ స్టోర్ అయిన ఇండస్ యాప్‌స్టోర్‌లో డ్రీమ్11, నజారా టెక్నాలజీస్, ఎ23, ఎంపిఎల్, కార్ట్ బాజీ, జంగిల్ రమ్మీ తదితర సంస్థలు తమతో ఒప్పందం కుదుర్చుకున్నాయని పేర్కొంది. లక్షలాది మంది వినియోగదారులకు గేమింగ్ అనుభవాన్ని అందుబాటులోకి తీసుకురానుందని ఆ సంస్థ అభిప్రాయపడింది.

నది బయో ప్రొడక్ట్స్, ప్రైవేట్ లిమిటెడ్ ఆసక్తి వ్యక్తీకరణకు పాడిరైతు ప్రకటన

మెసర్స్ నది బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో రేటు: 16 సపంబర్, 2021నాటి ఇండియన్ పత్రికలలో ప్రచురించబడిన సంబంధించి, ఇక్కడ పత్రికలకు ప్రచురించబడిన ఆసక్తి వ్యక్తీకరణ ప్రకటన లేదా ఆసక్తి వ్యక్తీకరణ ప్రకటనకు సంబంధించి ఏవైనా ప్రశ్నలు ఉంటే, దయచేసి ఈ క్రింది ఇమెయిల్ చిరునామాలకు వ్రాయండి.

**అనగా., 02 డిసెంబర్, 2023 నుండి 12 డిసెంబర్, 2023వ తారీఖుల